పేరుకుపోయిన బకాయిలు

- నీలగిరి మున్సిపాలిటీలో కుళాయిల పాత బకాయి రూ.21.80కోట్లు
- ఈ ఏడాది వసూలు చేయాల్సింది రూ.3.62కోట్లు
- వసూలైన బిల్లులు రూ.38లక్షలు
- మొత్తం రావాల్సింది రూ.25.04కోట్లు



నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీలో కుళాయి బకాయిలు భారీగా పేరుకుపోయాయి. ఏ సంవత్సరం బిల్లులు ఆ సంవత్సరంలో సక్రమంగా వసూలు చేయకపోవడంతో కోట్ల రూపాయలు పెండింగ్ ఉండిపోయాయి. ఇంజనీరింగ్ విభాగం అధికారులు బదిలీలపై వస్తున్నారు.. పోతున్నారు తప్పితే తమ విధుల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోవడంలేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా బకాయిలు పేరుకుపోయినట్లు స్పష్టం అవుతుంది. పట్టణంలో కుళాయిల పాత బకాయిలు రూ.21.80కోట్లు రావాల్సి ఉంది. కుళాయి బిల్లులే కోట్లలో పేరుకుపోవడంతో మున్సిపాలిటీ నిర్వహణ భారంగా మారింది. ఇప్పటికీ మొత్తంగా కుళాయి బిల్లులు రూ.25.04కోట్లు రావాల్సి ఉంది. ఖర్చులు పెరుగుతుండడం, దానికి తగ్గట్లుగా పన్నులు సకాలంలో వసూలు కాకపోవడంతో మున్సిపల్ అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కాగా ఈ ఏడాది కుళాయి బిల్లుల డిమాండ్ రూ.3.62కోట్లు ఉండగా, ఇప్పటి వరకు రూ.38లక్షలు మాత్రమే వసూలు అయ్యాయి. ఈ ఏడాదికి సంబంధించిన కుళాయి బిల్లులు ఇంకా రూ.3.23కోట్లు వసూలు కావల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

మున్సిపాలిటీలో కుళాయిల కనెక్షన్లు 29,713..

నీలగిరి పట్టణంలోని 48వార్డుల పరిధిలో మొత్తం 29,713 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. నెలకు రూ.100 బిల్లు మాత్రమే అయినా కొందరు సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మున్సిపాలిటీ ఫిట్టర్లు, ఆపరేటర్లు కూడా కుళాయి బిల్లులపై ప్రత్యేక దృష్టి పెట్టడంలేదనే విమర్శలు లేకపోలేదు. ప్రతి వార్డులో ఎవరు బిల్లులు చెల్లించడంలేదనే వివరాలు తీసుకుంటే వసూలు చేయడం ఎంతో సులభం అయినా ఆ దిశగా సంబంధిత సిబ్బంది దృష్టి సారించడంలేదని తెలుస్తోంది. ఇంజనీరింగ్ విభాగం అధికారులు కుళాయి బకాయిలపై నజర్ పెట్టడంలో విఫలమయ్యారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. రూ.21కోట్లకు పైగా పాత బకాయిలు పేరుకుపోయినా వాటిపై నీటి సరఫరా విభాగం సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్ష పెట్టిన దాఖలాలు తక్కువనే చెప్పాలి. సమీక్ష పెడితే మున్సిపల్ కమిషనర్ పెట్టాలి తప్ప సంబంధిత విభాగం అధికారులు పెండింగ్ బిల్లుల గురించి సీరియస్‌గా తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పేరుకుపోయిన బకాయిల వివరాలను వార్డుల వారీగా లెక్కలు తీసి బిల్లుల వసూలు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తే 90శాతం వసూలు అయ్యే అవకాశం ఉంది. కానీ సంబంధిత అధికారులు బిల్లుల వసూళ్ల విషయంలో తమకేమి పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పెండింగ్ బిల్లులపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బిల్లులు వసూలు చేస్తున్నాం

కుళాయి బిల్లుల వసూలు కోసం చర్యలు తీసుకుంటున్నాము. సిబ్బందిని వార్డుల్లోకి పంపించి బిల్లులు వసూలు చేయిస్తున్నాం. పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించి బిల్లులు వెంటనే చెల్లించాలి. బిల్లులు చెల్లించకుంటే కుళాయి కనెక్షన్లు తొలగిస్తాం.

– దిలీప్ భార్గవ్, మున్సిపల్ ఏఈ

పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్‌కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను అదనపు కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతనంగా మండలానికి 1800పైగా రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు. నియోజకవర్గంలో పేదప్రజలకు ఒక రేషన్‌కార్డు ఇవ్వలేదని, ఇచ్చినట్లు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చెబుతున్నారని, అలా ఇస్తే చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ప్రారంభించి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గుంట భూమికి కూడా సాగు చేసుకునేందుకు నీరు ఇవ్వలేదన్నారు. అదే విధంగా వివిధ అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేశారే తప్ప ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వరావు, ఎంపీడీఓ ఉమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద, వైస్‌చైర్మన్ ఐతరాజు యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండ సాగర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, నట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సిద్దగోని స్వామి, నేతగాని కృష్ణ, అచ్చాలు, జేరిపోతుల భరత్, మల్లేశం, సత్తి, సంపత్, సమాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : రేషన్‌కార్డు పత్రాల పంపిణీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కాంగ్రెస్‌లో చేరిక

చిట్యాల : మున్సిపాలిటీలోని 2వవార్డుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వార్డుకు చెందిన కోనేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో 50మంది పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, మారగోని అంజనేయులు, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బెల్లి సత్తయ్య, ఎస్‌కే. ఇబ్రహీం, కోనేటి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు శిక్షణ



ఆయిల్‌పామ్ గెలల కోతను పరిశీలిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామ శివారులోని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి చెందిన ఆయిల్‌పామ్ తోటలో శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ గెలల కోత, నాణ్యత ప్రమాణాలను చైర్మన్‌తో పాటు రైతులు పరిశీలించారు. అనంతరం పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ సీనియర్ మేనేజర్ నర్రా రవీంధర్‌రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారిణి శ్వేత మాట్లాడారు. ఆయిల్‌పామ్ తోటలు సాగుచేస్తున్న రైతులు ప్రాథమిక దశలోనే తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తగిన పంటల దిగుబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ ఆఫీసర్ నేలపట్ల నరేందర్, కొంగర వినయ్‌కుమార్, క్షేత్ర సహాయకులు బోయ వంశీ, గుత్తా యువసేనా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మర్ల రవీంధర్‌రెడ్డి, కుకునూరి శ్రీకాంత్, సాంబిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

కనగల్ ఎస్‌ఐగా రాజీవ్‌రెడ్డి



కనగల్ : మండల నూతన ఎస్‌ఐగా కె.రాజీవ్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తానన్నారు. శాంతిభద్రతల అమలుకు ప్రజలు సహకరించాలని కోరారు. అంతకుముందు ఆయన దర్వేశిపురం రేణుకఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశారు.

టైలు, బెల్టులు అందజేత

చిట్యాల : మండలంలోని ఎలికట్టె జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు, బోయగుబ్బ, ఎలికట్టె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, పిట్టంపల్లిలోని యూపీఎస్ విద్యార్థులకు చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలు, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రెగులగడ్డ నర్సింహ, ఉపాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, జాయింట్ సెక్రటరీ పంతంగి కరుణాకర్‌గౌడ్, గంగాపురం భాస్కర్‌గౌడ్, రేగులగడ్డ చంద్రయ్య, పాఠశాలల హెచ్‌ఎంలు రాంభూపాల్, శ్రీధర్, స్లీవ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలు అందజేత

చిట్యాల : ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీస్ పుస్తకాలు అత్యంత ప్రాముఖ్యమని చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ పేర్కొన్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 2024లో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూటీఎస్ మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, వట్టిమర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జానకి ఏర్పాటు చేసిన సర్వీస్ పుస్తకాలను శుక్రవారం స్థానిక ఏమ్మార్సీ భవనంలో ఎంఈఓ నూతన ఉపాధ్యాయులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, మాధవి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాదం భిక్షపతి, జిల్లా కార్యదర్శులు రెబల్లె శరత్, గోలి స్లీవమ్మ, మిద్దెల శ్రీధర్, నేలపట్ల సైదులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చద్దన్నం పంపిణీ



చద్దన్నం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు 'మన చద్దన్నం' నిర్వాహకులు ఉచితంగా చద్దన్నం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, చద్దన్నం నిర్వాహకులు వెంకన్న, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంటల ఆనంద్‌బాబు, కార్యదర్శి కందుల సోమయ్య, జోన్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, దేవరశెట్టి శ్రీనివాస్‌లు, లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, కార్యదర్శి సూర్యచంద్రరావు, నాయకులు వీరమల్ల రవీందర్, వెంకటనారాయణ, భిక్షంరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సరిపడా యూరియా నిల్వలు

నకిరేకల్ : ఈ సీజన్‌లో రైతులు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ ధరావత్ నాగేశ్వర్‌రావు, స్థానిక వ్యవసాయ శాఖ ఏడీఏ జానివియా, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో వారు ఎరువుల రికార్డులను పరిశీలించి మాట్లాడారు. నకిరేకల్ పీఏసీఎస్‌తో పాటు ఆయా ఎరువుల దుకాణాల్లో 344 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. తాటికల్ పీఏసీ ఎస్‌లో 325 బస్తాల నిల్వలు ఉన్నాయన్నారు. సమావేశంలో తాటికల్ పీఏసీఎస్ ఇన్‌చార్జ్ సీఈఓ శీలం నాగరాజు, సిబ్బంది సైదులు ఉన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తీగల సాగర్

మునుగోడు : రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత ప్రకారం పూర్తిచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తీగల సాగర్ అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లను లింక్ కెనాల్ ద్వారా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. శివన్నగూడ రిజర్వాయర్, కిష్టరాయనపల్లి ప్రాజెక్టులే కాకుండా మునుగోడు ప్రాంతంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే వరకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శులు ఏర్పుల యాదయ్య, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనుంజయ, దామెర లక్ష్మి, నాయకులు అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, వేముల లింగస్వామి, శ్రీను, వెంకటేశం, రాములు, శ్రీశైలం, రామలింగ చారి, లక్ష్మమ్మ, గాలయ్య పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు బానిసకావొద్దు

కట్టంగూర్ : యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ, ఎస్‌ఎఫ్‌ఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చెడువ్యసనాల బారినపడకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్, గుండు నరేష్, కట్ట లింగస్వామి, వంగూరి చంద్రశేఖర్, పాడిచేటి సులోచన, శ్రీను, ముసుకు రవీందర్, ఆంజనేయులు, గోపి ఉన్నారు.



సైకిల్‌యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

జేఏసీతో రాజ్యాధికారం సాధ్యం



మాట్లాడుతున్న బరిగల దుర్గాప్రసాద్

నల్లగొండ : తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీతోనే అణగారిన వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని రాష్ట్ర నాయకుడు బరిగల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న పట్టణంలో జరిగే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బోగోజు మహేశ్వరచారి, కళ్యాణ్‌గౌడ్, రాచమల్ల కృష్ణయాదవ్, తలారి రాంబాబు, శంకర్, వినోద్, లింగాయన్, జగన్, రవి, వంశీ, సైదులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్ : ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో సభకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, జిల్లేపల్లి సాయి, మురళి, వినయ్, చైతన్య పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

నల్లగొండ : శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని రామకోటి స్థూప దేవాలయంలో ఉమామహేశ్వరిమాత, వాసవి మాత మూల విరాట్లకు అభిషేకాలు అష్టోత్తర పూజ నిర్వహించారు. అదేవిధంగా విశేషంగా మాత అమ్మవారికి 108కిలోల పసుపుతో మహిళా భక్తులు సామూహిక అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓరుగంటి పరమేష్, జగిని వెంకన్న, ఆలయ పూజారి గనగల హరికృష్ణశర్మ, వ్యవస్థాపక చైర్మన్ రేపాల భద్రాద్రిరాములు, సెక్రటరీ గజ్జల వెంకన్న, కోశాధికారి కుక్కడపు శ్రీనివాస్, బండారు వెంకటేశ్వర్లు, మేడమ్ విశ్వప్రసాద్, వాసవి పారాయణ కన్వీనర్ ఓరుగంటి కరుణ, గజ్జల సునీత, కుక్కడపు అరుణ, మేడం వాగీశ్వరీ, గుడిపాటి సత్యనారాయణ, గజవెల్లి సత్తయ్య, మిట్టపల్లి రాజేందర్, మిట్టపల్లి వాస్తవ్, గుబ్బ సత్యనారాయణ, వనమా నరసింహ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : సంతోషిమాత ఆలయంలో అమ్మవారు



నల్లగొండ : రామకోటి ఆలయంలో అమ్మవారి అవతారాల అలంకరణ



చిట్యాలలో శాకంబరీదేవి అలంకరణలో శ్రీకనకదుర్గమ్మ

సంతోషిమాత ఆలయంలో..

పట్టణంలోని పాతబస్తీ షేర్ బంగ్లాలోని శ్రీభక్తాంజనేయ సహిత సంతోషిమాత దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజలు, వడిబియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి మోహనాచార్యులు, శ్రీకాంతాచార్యులు, లక్ష్మణాచారి, సిబ్బంది శైలజ, మహేష్, చొక్కారపు మాధవి, సుజాత, ప్రీతి పాల్గొన్నారు.

శాకంబరీదేవిగా దుర్గమ్మ అమ్మవారు

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారు శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. పూజల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం–పుష్ప దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కూసురు సంజయ్‌దాస్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.

నాంపల్లి : శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా మండల కేంద్రంలోని రామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట రఘునందన్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, గణేష్, కోటయ్య, వెంకటేష్, గోపికృష్ణ, అల్లంపల్లి రాధిక పాల్గొన్నారు.



నల్లగొండ : రామకోటి ఆలయంలో కుంకుమార్చన



నాంపల్లి : కుంకుమార్చన చేస్తున్న మహిళలు



నల్లగొండ : సంతోషిమాత ఆలయంలో పూజలు

ఎంఈఓకు వినతి

నాంపల్లి : మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయురాలిని మునుగోడు మండలంలోని పులిపలుపులకు అక్రమంగా డిప్యూటేషన్ వేశారని ఆ ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్ రద్దు చేసి తిరిగి వెనుకకు పంపాలని శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ ఎంఈఓ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాంపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం అజయ్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో కృష్ణవేణి, శ్రవణ్‌కుమార్, లక్ష్మణ్ , సంపత్, శ్రీహరి ఉన్నారు.

ఫ్లెక్సీలు తొలగించడం సరికాదు

గట్టుప్పల్ : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను మండల స్థాయి అధికారులు తమ సిబ్బందితో తొలగించడం సరికాదని మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కర్నాటి వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న మండల కేంద్రంలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా అధికారులు వ్యవహరించడం మంచికాదన్నారు. గట్టుప్పల్ పద్మశాలి వైకుంఠ ధామం ప్రారంభానికి తనను మాజీ ప్రజాప్రతినిధిగా సంఘం నాయకులు ఆహ్వానిస్తే తట్టుకోలేని కాంగ్రెస్ నాయకులు శిలాఫలకాన్ని అధికారులతో తొలగింపజేశారని ఆయన అన్నారు. మా ఫ్లెక్సీలను తొలగించిన తర్వాత కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించుకున్నారని తెలిపారు. అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అవ్వారు గీతా శ్రీనివాస్, గౌరిగే సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, చిలుకూరి అంజయ్య, పున్న కిషోర్, వెంకటేశం, చెరుపల్లి నాగేష్, పున్న ఆనంద్, మల్లేశం, అయోధ్య నాయకులు తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

కనగల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దర్వేశిపురం స్టేజి వద్ద నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా అత్యధిక సంఖ్యలో గెలిపించుకొని సత్తా చాటాలన్నారు. జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పర్సనబోయిన భిక్షం, పిండి పాపిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పంతంగి సైదులుగౌడ్, పులకరం భిక్షం, తిరందాసు కనకయ్య, చెదురుపల్లి సైదులుగౌడ్, మాలే వెంకట్‌రెడ్డి, వీరయ్య, గోసెట్టి భద్రమ్మ, పాలకూరి సరిత, జిల్లా కళ్యాణి పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బీజేపీ నల్లగొండ మండల శాఖ ఆధ్వర్యంలో అప్పాజీపేటలో కేంద్ర ప్రభుత్వం 11సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా అవుతున్న బియ్యం, గుడ్లు, నూనెప్యాకెట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, నల్లగొండ మండల ప్రధాన కార్యదర్శులు బాకీ నరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పంజాల యాదగిరి, బూత్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.



కనగల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాధగోని శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్న కార్యకర్తలు

కేతేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుండ్ల సాయన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల ముఖ్య కార్యాకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్, స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్ అయితగోని అనిత, బీజేపీ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ కట్కోజు త్రివిక్రమ్, ఇరగదిండ్ల పద్మ, వీరబోయిన పాలనాగయ్య, విజయలక్ష్మి, సంధ్య ఉన్నారు.

ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరాలి

నాంపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, సంస్థాగత ఎన్నికల ప్రభారీ సోమ నర్సింహాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల స్థాయి కార్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో దాచేపల్లి నర్సింహ, శంకర్ నాయక్, మంటిపల్లి శ్రీశైలం, దూదిమెట్ల సత్యం, కాంతరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, మహేష్‌గౌడ్, నాంపల్లి సతీష్, హరికుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నార్కట్‌పల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రభారి కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్‌కుమార్, కొరివి శంకర్, ఏర్పుల చిన్నా, నోముల రాజు, మల్లెబోయిన రామలింగం, బావండ్లపల్లి ఉపేందర్, బిళ్లకంటి శ్రీకాంత్, ఎడమ పురుషోత్తంరెడ్డి, రూపని సత్యనారాయణ పాల్గొన్నారు.



నల్లగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి, నాయకులు

చండూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ మండల ఎన్నికల ప్రభారి పిట్టల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన మునుగోడు ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మాజీ జాతీయ నాయకులు పాల్వాయి సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, మురళీమనోహర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, నకిరేకంటి లింగస్వామిగౌడ్, భూతరాజు శ్రీహరి, పిస్సింటి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీజనల్ వ్యాధులపై అవగాహన

గట్టుప్పల్ : కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్యసిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం డ్రై డే నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్ : ఉపాధిహామీ పథకం కింద వర్మీకంపోస్ట్, గడ్డిపెంపకం, చెక్‌డ్యామ్స్, రాక్‌ఫిల్ డ్యామ్స్, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలకు రైతులు వ్యక్తిగత దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు శుక్రవారం తెలిపారు. నిమ్మ, బత్తాయి, మామిడి, సపోటా, డ్రాగెన్ ఫ్రూట్, కొబ్బరి తదితర పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి రైతులు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5ఎకరాలలోపు ఉన్న సన్న, చిన్నకారు రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జాబ్‌కార్డు, పంచాయతీ తీర్మానంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

చిట్యాల : ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ క్రిష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శేఖర్ తదితరులున్నారు.

ముడిసరుకు ధరలు తగ్గించాలి

నల్లగొండ టౌన్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ రంగానికి ఉపయోగపడే ముడిసరుకు ధరలు తగ్గించి నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో తెలంగాణ బిల్డింగ్స్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 15న జరగనున్న తాపిమేస్త్రీల సమావేశంలో మేస్త్రీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అవుట రవీందర్, సలివోజ సైదాచారి, అద్దంకి నరసింహ, సాగర్ల మల్లయ్య, పోన్నబోయిన లింగస్వామి, ఉంగరాల సైదులు, బొంగురోళ్ల అంజయ్య, కమరుద్దీన్, ఐతరాజ రామచంద్రు, ఈశ్వర్ పాల్గొన్నారు.

అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

మునుగోడు : మర్రిగూడ మండలంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ అన్నారు. ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

గట్టుప్పల్ : మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డీవైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నాయకులతో కలిసి పాఠశాలలో అసంపూర్తి గదులను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట సంఘం మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు మలిగే శివ, కర్నాటి సుధాకర్ తదితరులు ఉన్నారు.

కార్యనిర్వాహక కార్యదర్శిగా నర్సింహపటేల్

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కుంభం నర్సింహ పటేల్‌ను తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తంరావు పటేల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహ పటేల్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.